**కాసా +**

బెంగాముందు సేవింపండి, ఆయాసము వెంటనే నివారణయగును. కష్టక్రిగా తగి పోయి హాయిగా నుండును. 'ఇసినోఫీలియా' కు చాలామంచిది. వ్యాధిని శాశ్వతముగా నివారించి శరీరమునకు బలముకలిగించు అత్యుత్తమ ఔషధము వెల: 200 మి లి రు 4-75

ఎ. యస్. శర్మా

రాయాజీపేట - నెల్లూరు

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 46 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 9

**!Chellarams!**
IN
NELLORE
Yes
Their Textile
" SHOW ROOM "
WHEN?
**Watch Opening**

# వెంగళరావు నాయకత్వం ఏప్రెల్ కు స్థిరపడుతుంది!

( మా హైదరాబాదు విలేఖరి )

భూకంపాలు ఎందుకు వస్తాయో, ఎప్పుడు వస్తాయో చెప్పడం సాధ్యంకాక పోయినా రాజధానిలోవున్న ఒక పరిశో



24 తేది నెల్లూరులో శ్రీ తల్పగిరి రంగనాథస్వామి దర్శనానికి వచ్చిన రవాణా మంత్రి జె. చొక్కారావు-ఆయన సతీమణి శ్రీమతి మురళమ్మగార్లకు ఆలయం వద్ద స్వాగతం చెప్తున్న మేనేజింగ్ట్రస్టీ కలవకూరు వెంకటరెడ్డి (కె. వి. ఆర్.); ఆయనప్రక్కనే టి. వ. ఛైర్మన్ మేగోరె వున్నారు.

ధనా సంస్థ ఎక్కడ భూకంపాలు కలిగాయో, ఎక్కడనుండి ఎంత తీవ్రతతో ఎంతదూరంలో కలిగాయో తెలుసుకోగల పరికరాలు కలిగివుంది. అగ్నిపర్వతాలు బద్దలు కావడం, దానివల్ల కలిగిన కష్ట నష్టాలు అంచనావేయడం చాలా అరుదుగా జరిగేది. భూకంపాలుమాత్రం తక్కువ వ్యవధిలోనే హెచ్చుఆస్తినష్టం, జననష్టం కలుగ చేస్తాయనేది నిర్వివాదం. ఈ పరిశోధనా సంస్థ కార్యక్రమం భూగర్భశాస్త్రానికి మాత్రమే పరిమితం. అటంబాంబు, హైడ్రోజన్‌బాంబుల ప్రేలుడువల్ల కలిగే భూకంపాలుకూడా యీ సంస్థలో రికార్డు అవుతాయి.

అయితే యీ పరిశోధనా సంస్థలోగల సునిశితమయిన యంత్రాలు మనుష్యుల మన స్సుల్లో, రాజకీయనాయకుల బుర్రల్లో బ్రద్ద లవుతున్న అగ్నిపర్వతాల అనుమానులు రికార్డుచేయవు, రాజకీయంగా వచ్చే తుపాను లను రాతర్తు పసికట్టలేనట్టే. రాజకీయ భూకంపాలను, తుఫానులను సూచించే యంత్రాలుగా మన "ప్రజానాయకుల"నే మలచుకోవాలి; ఎందుకంటే భూకంపాల వల్ల కలిగిన ఆఘాతలను, తుఫాను నష్టా లను మన కృషితో భర్తీ చేసుకోవచ్చు కాని 'ప్రజాం'దోళనలు మనుష్యుల మధ్య చేసిన ఆఘాతాలను పూడ్చుకోవడం అంత సులభంకాదు. ప్రతిక్షణం పాతవిషయా లను గుర్తుకు తెస్తూనేవుంటారు నాయకులు.

ఉత్సాహంతో చైత్రయాత్రను ఖమ్మం జిల్లా పర్యటనతో ముఖ్యమంత్రి పూర్తిచేసు కుంటే అధికారంలో వున్నపుడు సంజీవ రెడ్డికి, బ్రహ్మానందరెడ్డికి, దివంగత సిద్ధా రెడ్డికికూడా యీ విధంగానే ఘనంగా ఖమ్మంజిల్లా సన్మానించింది అని యీసడిం చిన వారు కొందరు వున్నారు. నిజమే 'రామాయ స్వస్తి'. 'రావణాయ స్వస్తి' అనే వైరవీకారులుంటారుగాని తమకు జరిగిన ఇటువంటి సన్మానాలను ప్రజాభి మానమని; వెంగళరావుకు జరిగితే ఇది పైరవీకారుల ప్రేరేపణ అని కొట్టివేసే నాయకులుండడం దురదృష్టం. ఇటువంటి ప్రతి నాయకుడు ప్రచ్ఛన్నంగా ఉన్న అగ్నిపర్వతం అని, సమయం వచ్చినపుడు

## జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడుగా ఆనం భక్తవత్సలు రెడ్డి?

జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడుగా శ్రీ ఆనం భక్తవత్సలరెడ్డి నియమింపబడవచ్చునని ప్రత్యర్థి వర్గాలే అంటున్నవి. ఇది వ్రాసి వేయదగిన నిరాధారపు వదంతికాదు. ఈ నియామకం జరిగితే, అది ముఖ్య మంత్రి శ్రీ వెంగళరావుకు పి. సి. సి. మీద వున్న భక్తి గౌరవాలకు మరొక ప్రత్యక్ష నిదర్శన మవుతుంది.

భక్తవత్సలరెడ్డి కల్లకపటంలేనివాడు; నిగర్వి; నిరాడంబరుడు; అందరికి అందు బాటైనవాడు; జిల్లా రాజకీయాలలో అనుభవమున్న వాడు. కాని ఎంత సమర్థుడైతేమాత్రం, ఎంత ధారిమనిషి అయితేమాత్రం ఎంత బరువని మోయ గలుగుతాడు? ఇందుకూరుపేట సమితి అధ్యక్షత; పంచాయతీ బోర్డు; జిల్లా మార్కెటింగు సొసైటీ; అగ్రికల్చరల్



మార్కెట్ కమిటీ-ఇన్నిటి బాధ్యతలు నిర్వహిస్తున్నాడు భక్తవత్సలం. పీటన్నిటికితోడు జిల్లా కాంగ్రెసుకూడా ఆయనకు అప్పగిస్తే న్యాయం చేకూర్చగలడా? అది న్యాయమా?

రాజకీయ భూకంపాలు కల్పించే శక్తులని గుర్తించుకోవాలి.

ఏది ఏమయినా యీ వారంతో ముఖ్య మంత్రి పట్యాత్ర పథకానికి ప్రథమాంగి కారం పొందే కార్యక్రమం ముగుస్తుంది. రాయలసీమ జిల్లాల పర్యటన ప్రారంభ మవుతుంది. ప్రజాప్రతినిధులు ఉభయ శాసన సభలలో యీ పథకానికి ఆమోద ముద్ర వేశారుకదా! అందుకే యీ చైత్ర యాత్ర పూర్తిచేసుకొని ఢిల్లీవెళ్లిన అనంతర కార్యక్రమం చేపట్టవల్సి వుంటుంది. అందులో ముఖ్యం రాజ్యసభ సభ్యుల ఎన్ని కకు అధికార సభ్యుల నియామకం. బ్రహ్మా నందరెడ్డి, రఘునాథరెడ్డి తప్పక అందు గురిలో ఉంటారు. అయిదుగురు కాంగ్రెసు

—కొనసా 6 వ పేజీలో

## నెల్లూరు జిల్లా లారీ ఓనర్సు అసోసియేషన్

స్టోన్‌హౌస్‌పేట - నెల్లూరు-2.

పై అసోసియేషన్ సభ్యులకు

### —విజ్ఞప్తి—

అర్యా!

తే 7-9-1973 దీన వెలువడిన జమీన్‌రైతు పత్రికలో మన అసోసియేషన్ ప్రకటన రెండవ తీర్మానమును యీ క్రింది విధముగా చదువుకొనవలెనని మనవి చేసుకొనుచున్నాము.

**2) అసోసియేషన్ ఆర్థికవిధానము అధికమించుటకొరకు:**

ప్రతి లారీఓనరు పై అసోసియేషన్ మెంబరుగాచేరి, సభ్యత్వ రుసుం రు 25/- చెల్లించవలెను. మరియు ప్రతి సభ్యుడు నెలసరి చందా రు 10 లు చొప్పున చెల్లించి లేదా ఆరునెలలకు ఒకపర్యాయం రు 60 లు చెల్లించి అసోసియేషన్ కార్యదర్శిగారివద్ద సక్రమమైన రసీదు పొందవలెను. యీ ద్వారా అసోసియేషన్ ఆర్థిక అభివృద్ధి తోడ్పడవలెను.

**సభ్యులకు విజ్ఞప్తి**

త్రైమాసిక మీటింగ్ విధానము ఎలాంటి మార్పు లేని ప్రార్థన, యథారీతిగా జరుగుచున్నది. కొన్నివర్గాలవారు లారీ యజమానుల ఐక్యతకు భంగము కలిగించుటకు దుష్ప్రచారము చేయుచున్నారు. వారి ప్రచారము ఖాతరుచేయవలసిన అవసరంలేదు. జనరల్‌బాడీ మీటింగ్ త్వరలోనే జరుగుతుంది. సభ్యులందరము అన్నివిషయములు చర్చించుకొనవచ్చును. తేదీ ముందుగా తెలుపబడును.

**లారీ యజమానుల ఐక్యత వర్థిల్లాలి.**

ఇట్లు వందనములతో

**బి. క్రిష్ణారెడ్డి**
ప్రెసిడెంటు.

**టి. రాధయ్య**
కార్యదర్శి.



టూరిజం, గ్రంథాలయాలమంత్రి సిహెచ్. దేవానందరావు 24, 25 తేదులలో సతీసమేతంగా నెల్లూరుచుట్టూ అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈదూరులో జిల్లాగ్రంథాలయ సంస్థ బ్రాంచి లైబ్రరీ ప్రారంభోత్సవ చిత్రం ఇది. ఎడమవైపు: జిల్లాగ్రంథాలయసంస్థ అధ్యక్షుడు ఎ. హరిశ్చంద్రారెడ్డి, ఆనం వెంకటరెడ్డి; కుడివైపు-దేవానందరావు, ఆయన ధర్మపత్ని శ్రీమతి శీల, ఎస్. పి. ఐ. వున్నారు.

# శ్రీ వేణుగోపాలస్వామివారి దేవస్థానము

## మూలపేట - నెల్లూరు.

# మహాకుంభాభిషేకము

## ఆహ్వానము

**6-3-1974 తేది నుండి 12-3-1974 తేది వరకు శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయసన్నిధి రాజగోపుర జీర్ణోద్ధరణ మహాసంప్రోక్షణ**

## శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి నూతన విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవములు

భక్తులారా!

6-3-1974 తేది బుధవారము మొదలు 12-3-1974 తేది మంగళవారము వరకు ఈ క్రిందివిధముగా జరుగు కార్యక్రమములలో భక్తులు పాల్గొని శ్రీ స్వా మి వా రి అనుగ్రహమునకు పాత్రులగుదురని కోరుచున్నాము.

### —కార్యక్రమము—

6-3-74 బుధవారము సాయంకాలం 6 గం॥ భగవత్ ప్రార్థన, అనుజ్ఞ, ఆచార్య- ఋత్విగ్వరణము, విష్వక్సేనపూజ, అంకురార్పణ, వేద ప్రబంధ పురాణాది పారాయణ ప్రారంభము, వాస్తుశాంతి, శాత్తుమత్తై, తీర్థప్రసాదములు.

7-3-74 గురువారం ఉదయం 8 గంటలకు ద్వారకుంభమండల అగ్నిప్రతిష్ఠలు- మహాస్నానశాంతి. శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి జలాధివాసము, పూర్ణాహుతి, శాత్తుమత్తై, తీర్థప్రసాదములు.

మధ్యాహ్నము 3 గంటలకు శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి నేత్రోన్మీలనము, తిరుమంజనము.

సాయంకాలము 6-30 గంటలకు కుంభమండలపూజ- హోమము, పూర్ణాహుతి, శాత్తుమత్తై, తీర్థప్రసాదములు.

8-3-74 శుక్రవారము ఉదయము 8 గంటలకు చతుస్థానార్చనము, గోపుర విమానాధివాసము, పూర్ణాహుతి, శాత్తుమత్తై, తీర్థప్రసాదములు

మధ్యాహ్నము 3-30 గంటలకు విమాన గోపుర స్నపనము.

సాయంకాలము 6-30 గంటలకు చతుస్థానార్చనము, హోమము, పూర్ణాహుతి, శాత్తుమత్తై, తీర్థప్రసాదములు.

9-3-74 శనివారము ఉదయము 8 గంటలకు చతుస్థానార్చనము హోమము, పూర్ణాహుతి, శాత్తుమత్తై, తీర్థప్రసాదములు.

మధ్యాహ్నము 3-30 గంటలకు అష్టోత్తర శతకలశాభిషేకము

సాయంకాలము 6-30 గంటలకు షోడశన్యాసము, తత్వహోమము ప్రాణప్రతిష్ఠ, పూర్ణాహుతి, శాత్తుమత్తై, తీర్థప్రసాదములు, శయనాధివాసము.

**10-3-74** ఆదివారం ఉ॥ 8 గం॥కు శాంతిహోమము, పూర్ణాహుతి, 9 గం॥ నుండి 10-30 గం॥ లోపున వృషభ లగ్నమునందు మహాసంప్రోక్షణం (కుంభాభిషేకము) మహానివేదనము, శాత్తుమత్తై, తీర్థప్రసాదములు.

సా॥ 6 గం॥ కళ్యాణోత్సవము.

రాత్రి 8-30 గం॥లకు శ్రీ వేణుగోపాలస్వామివారికి గరుడసేవ. శ్రీ లక్ష్మీనరసింహస్వామివారికి శేషవాహనము.

**11-3-74** సోమవారము ఉదయము 9 గంటలకు సహస్ర కలశస్థాపనము.

సా॥ 6 గం॥కు కలశపూజ, స్నపనాంగ హోమము, పూర్ణాహుతి, తీర్థప్రసాదములు.

**12-3-74** మంగళవారము ఉదయం 6 గంటలకు పెన్నానదినుండి తిరుమంజన తీర్థమును వేదపారాయణాదులతో తెచ్చుట. 10 గంటలకు తిరుమంజనము.

సా॥ 6 గం॥లకు తీర్థప్రసాదాది వినియోగము.

ఈ మహాసంప్రోక్షణ ప్రతిష్ఠాకార్యక్రమముల నిర్వహించుటకై శ్రీమత్ పరమహంస పరివ్రాజకాచార్యవర్య శ్రీశ్రీశ్రీ మేల్కోటై యతిరాజ జీయర్ స్వామివారు, శ్రీమత్ పరమహంస పరివ్రాజక సార్వభౌమ శ్రీశ్రీశ్రీ వానమామలై జీయర్ స్వామివారును ఆహ్వానింపబడి వేంచేయుచున్నారు. ఇది ఒక అపూర్వ విశేషము.

భక్తులెల్లరు విచ్చేయ ప్రార్థన.

ఇట్లు,

**దేవస్థాన పాలకవర్గము.**

శ్రీ ఆనం వెంకటరెడ్డి (మేనేజింగ్ ట్రస్టి)

శ్రీ మన్నెం శ్రీనివాసరెడ్డి, శ్రీ మట్టిగ దశరథరామిరెడ్డి, శ్రీ ఆనం చంద్రశేఖరరెడ్డి, శ్రీ తుమ్మల సుబ్బారెడ్డి.

Edited, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore A. P.